సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 306 పేజీలు: 6 శనివారం 22-3-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..
అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.
ఎడిటర్. 89193 45606



## రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

- హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మాలక్ష్యం
- కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ:రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు.

2లో

# జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు!

## అంతర్గత విచారణకు హైకోర్టు సీజే ఆదేశం

## అలహాబాద్ హైకోర్టుకు న్యాయమూర్తి బదిలీ

- అభ్యంతరం తెలిపిన అక్కడి బార్ అసోసియేషన్
- ఇది చెత్త కుండీ కాదంటూ తీవ్ర వ్యాఖ్యలు
- బదిలీ, అంతర్గత విచారణ వేర్వేరన్న సుప్రీం కోర్టు
- జడ్జి ఇంట్లో ఎలాంటి నగదు లభించలేదని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ చీఫ్ అతుల్ గార్గ్ ప్రకటన
- ఢిల్లీ హైకోర్టు జడ్జి యశ్వంత్‌వర్మ నివాసంలో భారీగా నగదు!
- అగ్ని ప్రమాదంతో వెలుగులోకి..
- అంతర్గత విచారణకు సీజే ఆదేశం
- అలహాబాద్ హైకోర్టుకు బదిలీ



2లో

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో గుట్టల కొద్దీ నోట్ల కట్టలు దొరికాయన్న వార్తలు కలకలం రేపాయి. జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినట్లు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందికి మంటలు ఆర్పే సందర్భంగా భారీ స్థాయిలో కరెన్సీ కట్టలు కనిపించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ విషయాన్ని సీనియర్ న్యాయవాది ఒకరు ఢిల్లీ హైకోర్టులో ప్రస్తావించడంతో ప్రధాన న్యాయమూర్తి సైతం దిగ్భ్రాంతి చెందారు. సుప్రీంకోర్టు సైతం వేగంగా స్పందించింది. ఈ ఆరోపణలపై ప్రాథమిక విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కొలీజియం



## తెలంగాణలో వడగళ్ల వానలు

- వాతావరణ కేంద్రం హెచ్చరిక
- పలు జిల్లాల్లో వడగళ్ల వానలు

2లో



## తక్కువ వడ్డీకి రుణాలివ్వండి!

- ఆర్ఐడీఎఫ్ కింద మంజూరు చేయండి
- సూక్ష్మ నీటిపారుదలకు నిధులు ఇవ్వండి
- కొత్తగా పీఏసీఎసలను ఏర్పాటు చేయండి
- నాబార్డు ఛైర్మన్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి

## శాసనసభలో బడ్జెట్‌పై హరీశ్‌రావు, భట్టి మధ్య

# మాటల యుద్ధం

- ఆర్థిక మాంద్యం కాదు..
- మీ బుద్ధి మాంద్యం: మాజీ మంత్రి హరీశ్‌రావు
- ఆర్థిక విధ్వంసం చేసిన మీరా విమర్శించేది?: భట్టి విక్రమార్క
- ఆర్థిక మాంద్యం కాదు..
- మీ బుద్ధి మాంద్యం: మాజీ మంత్రి హరీశ్‌రావు
- అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలో మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం
- అంతా తనకే తెలుసనుకునే సీఎం
- అజ్ఞానంతో ఆదాయం దిగజారింది
- పాలన చేతకాక నెగెటివ్ రిజల్ట్..
- బడ్జెట్ అంకెలు, లెక్కలన్నీ ఉత్తవే



హైదరాబాద్: ఆర్థిక మాంద్యంతో ఆదాయం తగ్గిందని ప్రభుత్వం చెబుతోందని.. కానీ ఇది పాలకుల బుద్ధి మాంద్యమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సభ్యుడు టి.హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. "ఇచ్చిన హామీలను అమలు చేసే దిక్కులేదు, వాటికి సరిపడా ఆదాయం లేదని ప్రభుత్వమే చెప్తోంది. ఆదాయం ఎందుకు లేదంటే ఆర్థిక మాంద్యం అంటోంది. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఏపీ సహా దేశంలో ఎక్కడా కనిపించని ఆర్థిక మాంద్యం తెలంగాణలోనే ఎందుకు ఉంటుంది? ఇది ఆర్థిక మాంద్యం కా..పాలకుల బుద్ధిమాంద్యం. అంతా తనకే తెలుసు అనుకునే సీఎం అజ్ఞానం, అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆదాయం దిగజారింది. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి

2లో



- అందుకే గత ప్రభుత్వం ఇచ్చిన 35.32 ఎకరాలను రద్దు చేస్తున్నాం
- అన్నిరాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు
- గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి నూతన ట్రస్ట్
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- అన్నదానానికి రూ.44 లక్షల విరాళం
- కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం

## ఏడుకొండల్లో వ్యాపారీకరణను

# అనుమతించం

తిరుమల: శ్రీవారి ఏడుకొండల్లో వ్యాపారీకరణను (కమర్షియలైజేషన్) అనుమతించబోమని, వాటి పరిధిలో గత ప్రభుత్వం హెూటళ్ల నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణితో కలిసి సంప్రదాయ వస్త్రధారణతో వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుంచి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు.

## ఎండల నుంచి 2 రోజులు ఉపశమనం

- తెలంగాణ, కర్ణాటక మీదుగా ఉపరితల ద్రోణి
- ఫలితంగా ఏపీలో నేడు, రేపు వానలకు అవకాశం
- ఆ తర్వాత మళ్లీ ఎండలే...



## 'చంద్రబాబు శకుని పాత్ర వేస్తే బాగుండేది'

గుంటూరు : విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ సాంస్కృతి కార్యక్రమాల్లో

## హనీ ట్రాప్ మంటలు

- మంత్రికి సంబంధం ఉంటే బర్తరఫ్ చేయాలని బీజేపీ డిమాండ్
- అసెంబ్లీని కుదిపేసిన వ్యవహారం
- కర్ణాటకలో కుంభకోణం వెనుక కాంగ్రెస్ ముఖ్యనేత?
- ఇదంతా అధికారం కోసమేనా?.. అసెంబ్లీని కుదిపేసిన వివాదం
- 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలు6 నెలలపాటు సస్పెన్షన్

ప్రజల అస్త్రం

శనివారం
22-3-2025

## తక్కువ వడ్డీకి రుణాలివ్వండి!

(మొదటి పేజీ తరువాయి)

గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధి ని?ధి (ఆర్ఐడీఎఫ్) కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నాబార్డు చైర్మన్ కేవీ షాజీని కోరారు. సూక్ష్మ నీటిపారుదల రంగానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారమిక్కడ సీఎం రేవంత్‌రెడ్డితో షాజీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సహకార సంఘాలను బలోపేతం చేయాలని, కొత్తగా మరికొన్ని ప్రా?థమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస)ను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే స్వయం సహాయక సంఘాల మహిళల కోసం ప్రత్యేక పథకానికి రూపకల్పన చేయాలన్నారు. ఐకేపీ, గోదాములు, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి.. రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యం పెంచేందుకు సహకరించాలని సీఎం కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు పథకాల నిధులు మార్చి 31లోగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా నాబార్డు పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్ల నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని రేవంత్ సూచించారు. కొత్త పంచాయతీలకు అనుసంధానం పెంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలను ఏర్పాటు చేయాలని సీఎంని షాజీ కోరారు. వ్యవసాయ, నీటిపారుదల, తాగునీటి సరఫరా, పాడిపరిశ్రమ అభివృద్ధి, ఆయిల్‌పామ్, ఆహార శుద్ధి పరిశ్రమలు, ఉన్నత విద్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పశువైద్య కళాశాలల, పంట ఉత్పత్తుల సేకరణకు నాబార్డు సాయం చేస్తోందని షాజీ వెల్లడించారు.

## 'చంద్రబాబు శకుని పాత్ర వేస్తే బాగుండేది'

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు : విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ సాంస్కృతి కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు శకుని పాత్ర వేస్తే బాగుండేదని, ఆయన ఆ పాత్రకు బ్రహ్మాండంగా సరిపోతారని మాజీ మంత్రి అంబటి రాంబాబు సెటైర్లు వేశారు. ఏపీ బడ్జెట్ సమావేశాలపై అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. "2025 బడ్జెట్ సమావేశాలు 16 రోజుల పాటు జరిగాయి. ప్రతిపక్షం లేని శాసన సభ సమావేశాలు చప్పగా సాగాయి. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోడంతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు సభకు వెళ్ళలేదు. వైఎస్సార్‌సీపీ సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక భయంతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. సమావేశాలు కూటమి నేతలు ఒకరినొకరు పొగుడుకోవడానికే సరిపోయింది. శాసన మండలిలో ప్రతిపక్షం ప్రశ్నలు సంధించింది. ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను మండలిలో మా సభ్యులు ఎండగట్టారు.ఒక్క క్వింటా మిర్చిని ఈ ప్రభుత్వం కొనుగోలు చేయలేదు. బెల్ట్ షాపులు ఊరూరా ఉన్నాయి. చంద్రబాబు ప్రభుత్వం ఎంతో దౌర్భాగ్యపు స్థితిలో పని చేస్తుందో స్వంత పార్టీ సభ్యులే శాసన సభలో చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు దొంగచాటుగా సంతకం చేయాల్సిన అవసరం ఏముంది. ప్రతిపక్షం హోదా ఇవ్వండి. స్పీకర్ అయన్నపాత్రుడు వైఎస్ జగన్ గురించి ఏవిధంగా మాట్లాడారో అందరూ చూశారు. అచ్చెన్నాయుడు ఏటువంటి వ్యాఖ్యలు చేశారో అందరికి తెలుసు. ప్రజా సమస్యలపై పోరాటం మాకు ముఖ్యం. స్పీకర్,డిప్యూటీ స్పీకర్ శాసన సభకు పవిత్రత లేకుండా చేశారు. వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా మార్చి శునకానందం పొందుతున్నారు.మంచి మిత్రుడు అని వైఎస్ గురించి చంద్రబాబు చెబుతాడు. మరి ఆయన పేరుపై ఎందుకంత కోపం. శాసన సభ్యుల వేసిన స్కిట్స్‌లో కూడా జగన్ పేరు మర్చిపోలేకపోయారు. ఆ స్కిట్‌లో చంద్రబాబుకు శకుని పాత్ర ఇస్తే బాగుండేది. ఆయన శకుని పాత్రకు బ్రహ్మాండంగా సరిపోతారు' అని సెటైర్లు వేశారు.

## తెలంగాణలో వడగళ్ల వానలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు– క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలారాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

## ఎండల నుంచి 2 రోజులు ఉపశమనం

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నం: ఎండ, ఉక్కపోతతో ఠారెత్తిపోతున్న రాష్ట్రానికి రెండు రోజులు ఉపశమనం లభించనుంది. శని, ఆది వారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల తేలికపాటి వానలు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ, కర్ణాటక మీదుగా ఏర్పడిన ఉపరితల ద్రోణి సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. మరోపక్క ఆంధ్రప్రదేశ్, యానాంలో నైరుతి, దక్షిణ దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో శని, ఆదివారాల్లో రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని ఏపీ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. రెండు రోజుల అనంతరం.. మళ్లీ పొడి వాతావరణం ఏర్పడి, ఉష్ణోగ్రతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# హనీ ట్రాప్ మంటలు

బెంగళూరు : కర్ణాటకలో సంచలనం సృష్టిస్తున్న హనీ ట్రాపింగ్ కుంభకోణం కాంగ్రెస్ ప్రభుత్వం మెడకు చుట్టుకోనున్నది. తనపై కూడా హనీ ట్రాప్ ప్రయత్నం జరిగిందంటూ స్వయంగా రాష్ట్ర మంత్రి అసెంబ్లీలో ప్రకటించినప్పటికీ ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఈ కుంభకోణం వెనుక ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల పాత్రపై ప్రతిపక్ష బీజేపీ, జేడీఎస్ అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. దీని వెనుక ఎవరైనా మంత్రి ఉంటే వెంటనే ఆ వ్యక్తిని బర్తరఫ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. అంతేగాక అధికారం కోసం ఎవరైనా ఈ కుట్రకు పాల్పడితే శాసనసభే నైతికతను కోల్పోతుందని బీజేపీ ఆందోళన వ్యక్తం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్రంలో అధికారం కోసం కాంగ్రెస్‌లోని రెండు వర్గాల మధ్య గత కొంతకాలంగా ప్రచ్ఛన్న యుద్ధం సాగుతోంది. అధిష్ఠానానిదే తుది నిర్ణయమని రెండు వర్గాలు చెబుతున్నప్పటికీ లోలోపల ఎవరికి వారే అధికార పీఠం కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు.తాజాగా హనీ ట్రాప్ కుంభకోణం వెలుగుచూడడం, అందునా స్వయంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ మంత్రే దీనిపై ఆందోళన వ్యక్తం చేయడం పలు సందేహాలకు దారితీస్తోంది. శుక్రవారం దీనిపై వాడీవేడిగా అసెంబ్లీలో చర్చ జరిగింది. కేంద్రంలోని నాయకులతోసహా 48 మంది రాజకీయ నేతలపై హనీ ట్రాప్ జరిగినట్టు సహకార మంత్రి కేఎన్ రాజన్న గురువారం అసెంబ్లీలో ప్రకటించగా ఫిర్యాదు చేస్తే దర్యాప్తునకు ఆదేశిస్తానని హోం మంత్రి జీ పరమేశ్వర హామీ ఇచ్చారు. శుక్రవారం సభ ప్రారంభం కాగానే కాగానే ప్రతిపక్ష బీజేపీ సభ్యులు దీనిపై న్యాయ విచారణ కోసం



డిమాండ్ చేస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. గ్యారెంటీడ్..గ్యారెంటీడ్.. హనీట్రాప్ గ్యారెంటీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హనీ ట్రాప్ ఆరోపణలపై సీఎం సిద్ధరామయ్య అసెంబ్లీలో సమాధానం ఇవ్వాలని వారు పట్టుపట్టారు.

## శాసనసభలో బడ్జెట్‌పై హరీశ్‌రావు, భట్టి మధ్య మాటల యుద్ధం

ఆర్థిక మాంద్యం మాటెత్తుకున్నారు.."అని పేర్కొన్నారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా శుక్రవారం ఆయన బీఆర్ఎస్ పక్షాన శాసనసభలో సుదీర్ఘంగా మాట్లాడారు. వివరాలు హరీశ్‌రావు మాటల్లోనే... రాష్ట్ర ఆదాయం తగ్గిపోవటంతో భూములను తెగనమ్మి నిధులు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో కొన్ని భూములమ్మితేనే గగ్గోలు పెట్టిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు రూ.50 వేల కోట్లు లక్ష్యంగా ప్రభుత్వ భూములు అమ్మేస్తున్నారు. ఇది దిగజారుడు రాజకీయం కాదా? పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే రైజింగ్ తెలంగాణ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆరు గ్యారంటీలకు దిక్కు లేదు గానీ, అందాల పోటీలు నిర్వహిస్తారట.

**రాష్ట్రంలో అన్ని వ్యవస్థల విధ్వంసం..**

రాష్ట్రంలో వ్యవసాయ విధ్వంసం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. హైడ్రా విధ్వంసం వల్ల పేద, మధ్య తరగతి జనం గుండె ఆగి చనిపోతున్నారు. రియల్ ఎస్టేట్ కుప్పకూలి రియల్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సరైన తిండి లేక హాస్టళ్లలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. మా హయాంలో గురుకులాల సంఖ్యను 289 నుంచి 1,020కి పెంచి బలోపేతం చేస్తే.. ఇప్పుడు వాటి లో విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే దుస్థితికి తెచ్చారు. దీనితో క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది.

**అన్ని వర్గాలను మోసం చేశారు**

గతేడాది రూ.2,91,159 కోట్లుగా గొప్పగా చెప్పుకున్న బడ్జెట్ వాస్తవిక బడ్జెట్ కాదని నేను అప్పుడే చెప్పాను. రివైజ్డ్ బడ్జెట్ అంకెల్లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపటం ద్వారా అదే నిజమని తేలింది. ఎన్నికలకు ముందు నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అన్నారు. ఇప్పుడు పేదల రక్తమాంసాలు పిండి ఎల్ఆర్ఎస్ వసూలుకు సిద్ధమయ్యారు. ఫార్మాసిటీకి మేం భూములు సేకరిస్తుంటే తప్పుపట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆ భూములను తిరిగి రైతులకు ఇస్తామని చెప్పి.. ఇప్పుడేమో ఫ్యూచర్ సిటీ పేరుతో అదనంగా మరో 14 వేల ఎకరాలు లాక్కుంటున్నారు. గత బడ్జెట్ ప్రసంగంలో రైతులతోపాటు కౌలు రైతులకు కూడా రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కౌలు రైతుల ప్రస్తావనే లేదు.

గత బడ్జెజ్‌లో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు అని చెప్పి ఈ 16 నెలల్లో నాలుగు ఇళ్లు కూడా నిర్మించలేదు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎస్సీ, ఎస్టీలకు రూ.లక్ష అదనంగా ఇస్తామని.. ఇప్పుడు ఆ మాటే ఎత్తలేదు. ఇది దళిత, గిరిజనులను మోసం చేయడం కాదా. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ కేలండర్ అమలుచేస్తామని చెప్పి జాబ్‌లెస్ కేలండర్‌గా మార్చారు. దాని సంగతేమిటని నిరుద్యోగులు ప్రశ్నిస్తే అశోక్‌నగర్‌లో వారి వీపులు పగలగొడుతున్నారు. తుదిదశలో ఉన్న ఆరు సాగునీటి ప్రాజెక్టులని బడ్జెట్‌లో ప్రస్తావించారు కదా.. ఆ ప్రాజెక్టుల పేర్లేమిటో చెప్పండి.లేదా సభను తప్పుదోవ పట్టించినందుకు క్షమాపణ చెప్పండి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి న మొదటి సంవత్సరంలో 1,913 ప్రభుత్వ పాఠశాలలు మూసేశారు. ఎన్నికల ముందు 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని ప్రకటనలు చేసి.. ఇప్పుడు మేమిచ్చి న నోటిఫికేషన్‌కు 5 వేల పోస్టులు మాత్రమే పెంచి దగా డీఎస్సీ చేశారు.

# ఏడుకొండల్లో వ్యాపారీకరణను అనుమతించం

దేవాన్ష్ పేరిట ఒకరోజు అన్నప్రసాద కార్యక్రమానికి రూ.44 లక్షలు విరాళంగా అందించారు. మనవడితో కలిసి చంద్రబాబు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి చంద్రబాబు అన్నప్రసాదాలు స్వీ రించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. "నా ప్ర?థమ ప్రాధాన్యం శ్రీవేంకటేశ్వరస్వామి. ఏడుకొండలు శ్రీవారి సొంతం.వివిధ ప్రాంతాల్లో హోటళ్లు కడుతున్న ఒబెరాయ్ సంస్థ, అలిపిరిలో తమ హోటల్ పేరు మారుస్తామని, శాకాహారం మాత్రమే పెడతామని చెప్పినప్పటికీ ఏడుకొండలు ప్రాంతంలో ప్రైవేట్ వ్యక్తులు ఉండకూడదని తేల్చిచెప్పామన్నారు. అవసరమైతే రోడ్డుకు అవతలి వైపు నిర్మించుకోవాలని సూచించానని చెప్పారు. ఏపీ టూరిజం పరిధిలోని స్థలాన్ని కూడా టీటీడీకే అప్పజెప్పేలా చర్యలు తీసుకునే ఆలోచన చేస్తున్నామన్నారు. "అమరావతిలో ఇటీవల జరిగిన శ్రీవారి కల్యాణం రాజధానికి నూతన శోభను తెచ్చింది. ఈ సందర్భంగా నేను నూతన సంకల్పం చేశాను. చాలా గ్రామాల్లో ఆలయాలు లేవు. వాటి నిర్మాణం కోసం నూతన ట్రస్టును ఏర్పాటు చేస్తాం. శ్రీవాణిట్రస్టుకు వచ్చే నిధులను కూడా ఈ నూతన ట్రస్టులో పెడతాం. ప్రస్తుతానికి ఈ ట్రస్టుకు 'శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల నిర్మాణ నిధి' అనే పేరును అనుకుంటున్నాం. త్వరలోనే టీటీడీ ఓ మంచి పేరు నిర్ణయిస్తుంది." అని చంద్రబాబు తెలిపారు.హథిరాంజీమఠం భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆలయాల నిర్వహణలో స్థానిక భక్తుల భాగస్వామ్యం పెంచుతామని తెలిపారు. టీటీడీ తరహాలో మిగిలిన ఆలయాలకు స్వయంప్రతిపత్తి కల్పిస్తారా అన్న ప్రశ్నకు బదులిస్తూ.. రాష్ట్రంలో అద్భుత టెంపుల్ ఎకో సిస్టమ్ ఉందని తెలిపారు. " రూ.20 కోట్ల నుంచి రూ.వంద కోట్ల వరకు రెవెన్యూ వచ్చే ఆలయాలు ఏడు, రూ.ఐదు కోట్లపైబడి ఆలయాలు వచ్చేవి 13 ఉన్నాయి. రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేసి టూరిస్టులకు అనుకూలంగా మలుస్తాం." అని చంద్రబాబు తెలిపారు. శ్రీవారి ఆలయాల్లో పనిచేసే వ్యక్తులు హిందువులే అయి ఉండాలని స్పష్టం చేశారు. గతంలో అధికారులు తన వద్దకు వచ్చి తిరుమలలో నీళ్లు లేని కారణంగా, మూడు నెలల పాటు ఆలయాన్ని మూసివేయాలని కోరారని చంద్రబాబు గుర్తుచేశారు. "వాళ్లను గట్టిగా హెచ్చరించా. 90నుంచి 95 రోజుల్లో కల్యాణి డ్యాం నుంచి తిరుమలకు నీళ్లు తీసుకువచ్చేలా పైప్‌లైన్ ఏర్పాటుచేయండి. లేకుంటే అరెస్ట్ చేయిస్తానని వార్నింగ్ ఇచ్చాను." అని తెలిపారు. అంతకుముందు.. చంద్రబాబు కుటుంబసభ్యులకు మహాద్వారం వద్ద టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఆలయ అర్చక బృందం ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. "మా ఇంటి కులదైవం వేంకటేశ్వరస్వామి. మా దేవాన్ష్ పుట్టినప్పటి నుంచీ ఏటా తిరుమలలో అన్నదానం చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నాం." అని సీఎం చంద్రబాబు వివరించారు. టీటీడీలో అన్నదానం ట్రస్టును ఎన్టీఆర్ ప్రారంభించారనీ, ఇప్పటివరకు ఇబ్బందులు లేకుండా అన్నదాన కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయన్నారు. ఈ పథకంలో ప్రస్తుతం రూ.2,200 కోట్ల కార్పస్ ఫండ్ ఉందని, ప్రతి రోజూ ఎంతోమంది భక్తులు ట్రస్టుకు విరాళాలు ఇవ్వడంతోపాటు మరికొందరు ఒకరోజు అన్నప్రసాద వితరణకు ముందుకు వస్తున్నారని సీఎం తెలిపారు. శ్రీవారి ఆలయ ప్రక్షాళనతోనే పరిపాలన ప్రారంభించానని, అందులోభాగంగా తొలి పోస్టింగ్ టీటీడీ ఈవోగా శ్యామలరావును ఇచ్చానని గుర్తుచేశారు. రాయలసీమలో పెద్దగా ఆస్పత్రులు లేని విషయం గుర్తించి.. ప్రాణదానం ట్రస్ట్‌ను ఏర్పాటుచేశామన్నారు. ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల్లో లోపాలుంటే సరిచేస్తామన్నారు.

## జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు!

జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ప్రాథమిక విచారణను చేపట్టడం కొలీజియం తీసుకున్న చర్యలలో ఒకటని, ఈ ఉదంతంపై మరిన్ని చర్యలు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. జస్టిస్ వర్మ బదిలీపై కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించవలసి ఉంటుంది. ఆ తర్వాతే బదిలీ ఉత్తర్వులు వెలువడతాయి. జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ప్రతిపాదించడాన్ని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ శుక్రవారం తీవ్రంగా వ్యతిరేకించింది. 'ఇది చెత్త కుండీ కాదు' అంటూ బార్ అసోసియేషన్ మండిపడింది. జస్టిస్ వర్మ బదిలీ వార్తలు వెలువడిన వెంటనే తమ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది అనిల్ తివారీ అధ్యక్షతన సమావేశమైన బార్ అసోసియేషన్ జస్టిస్ వర్మ బదిలీని వ్యతిరేకిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. జస్టిస్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలన్న కొలీజియం నిర్ణయం తమను దిగ్భ్రాంతికి గురిచేసిందని తివారీ ఓ ప్రకటనలో తెలిపారు. జస్టిస్ వర్మ నివాసం నుంచి లెక్కల్లో చూపని రూ. 15 కోట్లు దొరికినట్టు తమకు తెలిసిందని ఆయన పేర్కొన్నారు. కొలీజియం తీసుకున్న నిర్ణయంతో అలహాబాద్ హైకోర్టు చెత్త కుండీనా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోందని ఆయన వ్యాఖ్యానించారు.

**అంతర్గత విచారణ, బదిలీ వేర్వేరు: సుప్రీం**

అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ స్థాయిలో నగదు బయటపడినట్టు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అంతర్గత విచారణ చేపట్టడం, జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడం వేర్వేరని సుప్రీంకోర్టు శుక్రవారం ప్రకటించింది. జస్టిస్ వర్మ నివాసంలో నగదు బయటపడినట్టు వచ్చిన ఆరోపణలకు సంబంధించి తప్పుడు సమాచారం, వదంతులు వ్యాప్తి చెందుతున్నాయని సుప్రీంకోర్టు తెలియచేసింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలన్న ప్రతిపాదనకు, అంతర్గత విచారణ ప్రక్రియకు సంబంధం లేదని, అవి రెండూ వేర్వేరని సుప్రీంకోర్టు ఓ ప్రకటనలో తెలిపింది. తమకు సమాచారం అందిన వెంటనే ఢిల్లీ హైకోర్టు సీజే సాక్ష్యాలు, వివరాల సేకరణతో అంతర్గత విచారణను ప్రారంభించారని సుప్రీంకోర్టు పేర్కొంది. మార్చి 20న జరిగిన కొలీజియం సమావేశానికి ముందు అంతర్గత విచారణ ప్రారంభించిన ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ సీజేఐకి నేడే తన నివేదికను అందచేస్తారని ప్రకటన పేర్కొంది. నివేదికను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది. జస్టిస్ యశ్వంత్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా తన పేరును నమోదు చేసుకున్నారు. 2014 అక్టోబర్ 13న ఆయన అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016 ఫిబ్రవరి 1న ఆయన అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణం చేశారు. 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శనివారం 22-3-2025

# ఎర్త్ అవర్ పాటిద్దాం - భవిష్యత్తు తరాలకు ఆలోచన అందిద్దాం

కనిగిరి అస్త్రం ప్రతినిధి : ఎర్త్ అవర్ పాటిద్దాం భవిష్యత్ తరాలకు మంచి ఆలోచన అందిద్దామని మునిసిపల్, గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గ ఫార్, కమిషనర్ జోసెఫ్ మాట్లాడుతూ మార్చి 22న శనివారం ఎర్త్ అవర్ పాటించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారన్నారు. ఆ మేరకు ఎర్త్ అవర్ గ్లోబల్ ఉద్యమంలో భాగంగా మార్చి 22 శనివారం రాత్రి 8.30 నుండి రాత్రి 9.30 గంటల వరకు అన్ని అనవసరమైన లైట్లను ఆపివేయడం ద్వారా 'ఎర్త్ అవర్'ను పాటించాలని కోరారు. ఒక గంట పాటు అనవసరమైన లైట్లను స్వచ్ఛందగా ఆపివేయడం ద్వారా ఎర్త్ అవర్ ప్రచారం ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఏకం చేస్తుందన్నారు. పరిరక్షణ మరియు స్థిరమైన పద్ధతులను దృష్టికి తీసుకురావడానికి, భవిష్యత్తు తరాలకు మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడానికి సహాయపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో పాల్గొని ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ ఐ.ప్రసాద్, శానిటేరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో ప్రవేశాలకు 22 నుంచి దరఖాస్తుల స్వీకరణ

### కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ



చంద్రశేఖరపురం : అస్త్రం మార్చి 21: మండలం లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6,11 తరగతుల్లో ప్రవేశాల కోసం అలాగే 7,8,9,10,12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయని ఆన్లైన్లో దరఖాస్తు నమోదు చేసుకోవాలని తెలిపారు అనాథలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన పిల్లలు, పేద, ఎస్. సి , ఎస్. టి, బీసి, మైనార్టీ, బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడతాయని తెలిపారు ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చునని తెలిపారు

## బకాయిల చెల్లింపుపై ప్రభుత్వ నిర్ణయం ఉద్యోగులకు వరం

### టి ఎన్ టి యు జిల్లా అధ్యక్షుడు అర్రిబోయిన రాంబాబు హర్షం.

సింగరాయకొండ: అస్త్రం ప్రతినిధి: ఎంతో కాలంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన సి పి ఎస్,జి పి ఎఫ్, ఎపి జి ఎ ఐ బకాయిల చెల్లింపు ఇనకు ఎన్ డి ఎ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న చర్యల పట్ల ప్రకాశం జిల్లా తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు అర్రిబోయిన రాంబాబు,ప్రధాన కార్యదర్శి యనమల ఆంజనేయులుహర్షం వ్యక్తం చేశారు. శుక్రవారంవారు సింగరాయకొండ లో విలేకరులతో మాట్లాడుతూ ఎంతో కాలంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఎన్ డి ఎ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల ఆరు వేల రెండువందల బకాయిలు చెల్లించేందుకు తీసుకున్న చొరవ ఉద్యోగులు వారి కుటుంబాలకు వరం అని ఆయన కొనియాడారు. అదే విధంగా ఈ ఏడాది జనవరి లో వెయ్యి ముప్పై మూడు కోట్ల బకాయిలు చెల్లించిన ప్రభుత్వం తాజాగా ప్రకటించిన బకాయిల చెల్లింపు ఉద్యోగుల లో ఆనందాన్ని నింపిందన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం తో భరోసా వచ్చిందన్నారు.



## కనిగిరి సాయిబాబా ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



కనిగిరి అస్త్రం ప్రతినిధి: కనిగిరి లోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం కమిటీ నూతన పాలకవర్గం ఏర్పాటయి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. అర్చక స్వాములు పాలకవర్గాన్ని వేదమంత్రాలతో ఆశీర్వదించి సత్కరించారు. అనంతరం దేవస్థానం నూతన అధ్యక్షునిగా కే వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బాలు ఓబులరెడ్డి, కోశాధికారిగా ముచ్చర్ల ధర్మారావు, సంయుక్త కార్యదర్శిగా కొలిపర్తి మారుతి కుమార్, పచ్చవ చంద్రశేఖర్ కోశాధికారిగా వాగిచర్ల వెంకటేశ్వర్లు, మాకీనేని సాయిరాం మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. గత పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులుదేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లునూతన పాలకవర్గం సత్కరించారు.

## చెత్త నుండి సంపద తయారీపై ప్రత్యేక శిక్షణ

సంతనూతలపాడు అస్త్రం ప్రతినిధి : సంతనూతలపాడు లోని ఎస్ డబ్ల్యూ. పి. సి. కేంద్రంలో శుక్రవారం నాడు చెత్త నుండి సంపద తయారీపై సంతనూతలపాడు మండల స్థాయిలో కార్యదర్శులు, క్లాప్ మిత్రలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు ఎంపీడీవో డి సురేష్ బాబు అధ్యక్షత వహించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు లో భాగంగా క్లాప్ మిత్ర లు ఇంటింటికీ తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా సేకరణ చేసి అనంతరం ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలకు వాటిని తరలించాలని ఎంపీడీవో సురేష్ బాబు సూచించారు. సెగి రిగేషన్ జరిగిన తరువాత కంపోస్టు పిట్స్ లొ వానపాముల ద్వారా కంపోస్ట్ తయారు చేయించి గ్రామపంచాయతీ ఆదాయ వనరులు పెంచు కొనేందుకుగాను ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ బాబు వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈనెల 22న సంతనూతలపాడు ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రంలో చీమకుర్తి మండల సిబ్బందికి, 24న నాగులుప్పలపాడు మండలానికి, 25న మద్దిపాడు మండలానికి సంబంధించి ఆయా సిబ్బందికి ఈ శిక్షణ ఇవ్వనున్నట్టు



ఎంపీడీవో సురేష్ బాబు వెల్లడించారు. మండల స్థాయిలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఈ. ఓ.పీ. ఆర్. డి. ఎం రమణమ్మ, సంతనూతలపాడు మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎన్. ప్రతాప్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, క్రాప్ మిత్ర లు పాల్గొన్నారు.

## మృతదేహానికి రీపోస్టుమార్టం





చీమకుర్తి అస్త్రం ప్రతినిధి : భార్యా ఫిర్యాదుతో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికి తీసి రీపోస్టుమార్టం నిర్వహించారు.సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.2024 జూన్ 6న చీమకుర్తి టౌన్ లోని గాంధీ నగర్ లో ఉరి వేసుకొన్న చనిపోయిన పులివర్తి బాల బ్రహ్మ%శీ% మృతి చెందడంతో అప్పట్లో కార్యక్రమాలు ముగించారు. అయితే ఈ మరణం పై అనుమానం వున్నదని అతని బార్య పులివర్తి గౌరీ పూర్ణ ఇచ్చిన పిర్యాది మేరకు, కేసు నమోదు చేసి 2025 మార్చి 21 న చీమకుర్తి తహసిల్దార్,ఒంగోలు నుండి వచ్చిన ఫోరెన్సిక్ వైద్యుల పర్య వేక్షణ లో సదరు శవాన్ని వెలికి తీసి, పోస్ట్ మార్టం నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు.

## బ్యాంకులను నిర్వీర్యం చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి

అస్త్రం ప్రతినిధి: ప్రభుత్వ బ్యాంకుల నిర్వీర్యం చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని బ్యాంకుల ప్రవేటీకరణ ఆపాలని, బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలని ఉద్యోగ,కార్మిక, ప్రజాసంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా డిమాండ్ చేశాయి.బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెకు



సంఘీభావంగా సిఐటీ యు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ కంపెనీలకి కట్టబెట్టే విధానాల్లో భాగంగా ప్రభుత్వ బ్యాంకులను వేగంగా ప్రైవేటీకరణ చేస్తూ, ఉద్యోగులపై పని భారం పెంచుతుందని. బ్యాంకు ఖాళీలను భర్తీ చేయాలనిడిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాలు చేస్తున్న సమ్మెను సిఐటియు సంపూర్ణంగా బలపరస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రసంగించారు. సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు,యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే అక్బర్, సిహెచ్ శ్రీను,రైతు సంఘం మండల కార్యదర్శి బి శ్రీనివాసరావు, కెవిపిఎస్ మండల నాయకులు టి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘంనాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగయ్య, పి ఏడుకొండలు, కౌలు రైతు సంఘం నాయకులు పి ఓబులరెడ్డి, రజక వృత్తి దారుల సంఘం నాయకులు సిహెచ్ కొండయ్య పాల్గొన్నారు.

## కనిగిరిలో నేడు ప్రజా దర్బార్

కనిగిరి అస్త్రం ప్రతినిధి : కనిగిరి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు క్యాంపు కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి శాసనసభ్యులుడాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరుకానున్నారని, వారితో పాటు అన్ని శాఖల అధికారులు తెలియజేశారు. ప్రజలు తమ సమస్యలను విన్నవించుకునేందుకు ప్రజాదర్బార్ ను సద్వినియోగం చేసుకోవాలని, అర్జీతో పాటు తమ ఆధార్ కార్డు జిరాక్స్, మొబైల్ నెంబర్ నువెంట తెచ్చుకోవాలన్నారు.

ప్రజల ఆస్త్రం — సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 22-3-2025

# వ్యవసాయ, విద్యా రుణాలు ఎక్కువగా అందించాలి

## మాంస,కూరగాయలు క్లస్టరుగా అనకాపల్లిజిల్లా

### జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్



అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: జిల్లాను మాంస, కూరగాయల క్లస్టరుగా ప్రకటించినందున బ్యాంకులు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ ఉపాధిరంగాలకు లక్ష్యాలకు మించి రుణాలు అందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన డి.సి.సి., డి.ఎల్.ఆర్.సి త్రైమాసిక సమావేశం జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకులు లక్ష్యాలకు మించి రుణాలు అందించాలని తెలిపారు. జిల్లాను మాంస, కూరగాయల క్లస్టరుగా ప్రకటించినందున బ్యాంకులు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ ఉపాధిరంగాలకు లక్ష్యాలకు మించి రుణాలు అందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ రంగంలో వచ్చే సంవత్సరానికి 17 శాతం వృద్ధి రావాలని అందుకు అనుగుణంగా యూనిట్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యూనిట్లు ఏర్పాట్లకు యువతకు ఆయా రంగాలలో శిక్షణ అందించి ప్రోత్సహించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో పశువులు, గొర్రెలు, నాటుకోళ్ల పెంపకం, మైదాన ప్రాంతంలో కూరగాయలు పెంపకం సాగయ్యే విధంగా ప్రణాళిక, యూనిట్లు స్థాపించాలని తెలిపారు. మాంస ఉత్పత్తులు యూనిట్లు, కూరగాయలు ప్రాసెసింగు, ప్యాకింగు, నిల్వకేంద్రాలు కు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. పంటకోత అనంతరం నష్టాలు తగ్గించాలని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించుటకు విద్యారుణాలు అందించాలని, కళాశాలలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రుణమేళాలు నిర్వహించి రుణాలు మంజూరు చేయాలని ఆవ్నె తెలిపారు. నిరర్ధకఖాతాలలో గల డబ్బులను సంబంధికులను గుర్తించి అందజేయాలని తెలిపారు. సదరు ఖాతాదారులను గుర్తించుటకు డి.ఆర్.డి.ఎ., మెప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. తోటలు, కూరగాయలు, పశు సంవర్ధక, డైరీ, మత్స్య పరిశ్రమలలో కాలానుగుణంగా ఉత్పత్తి సాధించే రంగాలకు ఆర్ధిక చేయూత నివ్వాలన్నారు. ఆయా శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో వ్యవసాయ, అనుబంధ రంగ రైతులను ప్రోత్సహించాలన్నారు. కౌలు రైతులకు కూడా వ్యవసాయ రుణాలు అందించాలని, ఇ క్రాప్ ఆధారంగా వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు అందించాలని తెలిపారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న వస్తువులకు బ్రాండింగు, మార్కెటింగు సౌకర్యం కల్పించాలని తెలిపారు.లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ గత సమావేశంలో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యలను, రుణ ప్రణాళిక అమలు నివేదికను పవర్ పాయంట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం 2025-26 పొటెన్సియల్ లింకిడ్ కార్యాచరణ ప్రణాళిక పుస్తకాన్ని విడుదల చేసారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ పి.నరేష్, ఆర్.బి.ఐ ఎం.జి.ఆర్.ఎల్.డి.ఒ. రాజేష్ కుమార్ కుంద్, నాబార్డ్ డీడీఎం సమంత్ కుమార్, డైరెక్టర్ ఎస్బిఐ బి.విజయకుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె.శచీదేవి, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి డా.బి.రామమోహనరావు, ఉద్యానవన శాఖ అధికారి జి.ప్రభాకర్ రావు ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



## రెండవ రోజు పోషణ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం

### జీ.కే వీధి సిడిపిఓ లక్ష్మీదేవి.

జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి: మండలంలోనీ ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఈనెల 20 నుండి 22 వరకు పోషణ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం నిర్విరామంగా అమలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో అమలు చేస్తున్నామని గూడెం కొత్త వీధి ఐ సి డి ఎస్ సి డి పి ఓ లక్ష్మీదేవి తెలిపారు.ఈ మేరకు మండలంలోని ప్రతి అంగన్వాడి 20 నుండి 22వ తారీకు వరకు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ బి పడాయి బి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఈ మూడు రోజుల సెక్షన్ లో అధర్శిల నవచేతన నేషనల్ కరికులం మీద శిక్షణ తరగతులునిర్వహించబడుతున్నాయని పోసన గూర్చి పౌష్టికాహారం గూర్చి బరువు తక్కువ పిల్లల గుర్తించడం వారిని ఫాలోఅప్ చేయడం డాక్టర్ తో చెకప్ చేయించడం పౌచిస్టిక ఆహార పునరావాస కేంద్రాలకు రెఫర్ చేయడం 1000 డేస్ కేర్ గూర్చి వివరించడం ఈసీ సీ ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ గూర్చి నూతన జాతీయ విద్యా విధానంలో వచ్చిన స్టేజెస్ గూర్చి వివరించడం జరుగుతుందని ఈ శిక్షణలో అంగన్వాడి కార్యకర్తల కెపాసిటీ బిల్డింగ్ ఈ శిక్షణ తరగతులు బాగా ఉపయోగపడతాయని లక్ష్మీదేవి తెలిపారు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని వాటిని పర్యవేక్షించడం కూడా ఉంటుందని ఆమె తెలిపారు.

## జనసేన పార్టీలో చేరిన పక్కిలంక ఉపసర్పంచ్



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: తాళ్లపూడి మండలం పక్కిలంక గ్రామ ఉపసర్పంచి విత్తం నాని శుక్రవారం జనసేన పార్టీలోకి చేరారు. కొవ్వూరు నియోజకవర్గం జనసేనఇంచార్జ్ టీవీ రామారావు, జనసేన జిల్లా కార్యదర్శి మర్రిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విత్తం నానికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సామాజిక వర్గ పరంగా పార్టీ పరంగా మరికొందరిని పార్టీలోకి తీసుకొస్తానని ఇకపై పార్టీ కార్యక్రమంలో పాల్గొంటానని నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ లబ్ధిదారులకు ఈ కేవైసి తప్పనిసరి

### డీలర్స్, కి ఈ కేవైసి లక్ష్యం

### సి ఎస్ డీటీలు ప్రశాంత్, అప్పలస్వామి.

దుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: శుక్రవారం మధ్యాహ్నం 2గం "లకు అరకు, (ఎమ్ ఎల్ ఎస్ )గోధుమలో అనంతగిరి, అరకు, దుంబ్రి గూడ మండల ల పరిధి రేషన్ డీలర్స్,ఎమ్ డి యు, లు కలిపి ఈకేవై సీ నమోదు కానీ తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఈ నెల 31 లోగా పూర్తి చేయాలనీ.అల్లూరి జిల్లా సిఎస్ డిటీలు ప్రశాంత్, అప్పలస్వామి తెలిపారు.ఈ సందర్భంగా సి ఎస్ డిటి ప్రశాంత్ మాట్లాడుతూ రేషన్ లబ్ధిదారులకు ఈకేవై తప్పనిసరి చేసిందని లేనియెడల ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందించే సబ్సిడీ ఆహారధాన్యలు కోల్పోతారని . అందుకు సదరు సచివాలయ పరిధి రేషన్ డీలర్స్ ఆరేళ్ల నుంచి 60 ఏళ్ల వరకు వయసు కలిగిన వారందరిని రేషన్ షాపు వద్ద ఈ కేవైసి చేయాలనీ సూచించారు . అందుబాటులో లేని వారికీ అందుబాటులో ఉన్న ఆధార్ కేంద్రాలలో ఈ కేవైసీ నమోదు చేసుకో వచ్చు. ఈ కేవైసి నమోదు కాని లబ్ధిదారుల జాబితా రేషన్ డీలర్స్ వద్ద అందుబాటులో ఉంచుతున్నాట్లు అధికారులు తెలిపారు.



## ఏపి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 22 నుంచి అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరణ

అమరావతి: అస్త్రం న్యూస్ డస్క్: ఏపీలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రవేశాలకు మార్చి 22 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్టు సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్టు చెప్పారు. ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు.అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బీపీఎల్ పరిధిలోని బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దరఖాస్తులు https://apkgbv.apcfss.in% ద్వారా పొందవచ్చని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ వస్తుందన్నారు. పూర్తి వివరాలు సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చని, సందేహాలకు 70751-59996, 70750-39990 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## రాష్ట్రంలోని మెడికల్ షాపుల తనిఖీ



విశాఖపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం, కడప, ఒంగోలు, విజయవాడల్లో విజిలెన్స్, ఈగల్, డ్రగ్ అధికారుల సోదాలు జరిపారు. సుమారు 100కుపైగా బృందాలతో మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు.డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్న మెడికల్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు గుర్తించారు.డ్రగ్స్ కు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు.

## ఏట్టకేలకు స్టాఫ్ నర్స్ నియామకం



చీడికాడ అస్త్రం ప్రతినిధి: ఎట్టకేలకు చీడికాడ ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ ను నియమించారు. చీడికాడ ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని 24 గంటలు వైద్యం అందే విధంగా చర్యలు తీసుకున్నా అనంతరం ప్రభుత్వం ముగ్గురు స్టాఫ్ నర్సను నియమించాల్సి ఉంది. అయితే గతంలో ఇరువురు స్టాఫ్ నర్స్ లను నియమించగా మూడో స్టాఫ్ నర్స్ గా ఏఎన్ఎం లను అదనపు విధులు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఇటీవల కాలంలో ఒక స్టాఫ్ నర్స్ ను బదిలీ చేయడంతో ఒకే ఒక్క స్టాఫ్ నర్స్ విధులు నిర్వహించగా మిగిలిన సమయంలో ఏఎన్ఎం లకు ఓపి డ్యూటీ వేసేవారు. సమస్యను గుర్తించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బుచ్చయ్యపేట వైద్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న దేవి అనే స్టాఫ్ నర్సును ఈ వైద్య కేంద్రానికి డిప్యూటేషన్ పై బదిలీ చేశారు. దీంతో దేవి చీడికాడ వైద్య కేంద్రంలో విధుల్లో చేరారు.



## శ్రీ సత్యసాయి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

కే కోటపాడు అస్త్రం ప్రతినిధి: స్థానిక వేణు విద్యానికేతన్ లో పదో తరగతి విద్యార్థుల కోసం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు కింతాడ శివారు కూండ్రపువానిపాలెం భక్తులచే ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. శ్రీ సత్య సాయి సేవ సంస్థల జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు, కన్నూరు అప్పలనాయుడు బివిఎస్ వేణు చందు శేఖర్ గౌరీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎంకు వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: కొవ్వూరు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. శుక్రవారం అమరావతి సచివాలయంలో సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి కొవ్వూరు పట్టణంలో పేజ్-3 లో కాళీగా ఉన్న స్థలాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు ఎకరాలు, బి సి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కు ఐదు ఎకరాలు స్థలం కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రతిపాదనలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫేస్ త్రీ లో పేదల కేటాయించిన స్థలాన్ని ప్రజలు తిరస్కరించడంతో ఆ స్థలం ఖాళీగా ఉందని దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. కొవ్వూరు పట్టణానికి డిగ్రీ కాలేజ్ అనుమతులు ఉన్న స్థలం లేకపోవడంతో బిల్డింగ్ నిర్మించడం జరగలేదన్నారు. బీసీ హాస్టల్ బిల్డింగ్ లేక అద్దె బిల్డింగ్ లో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారుఅనిత్వరలో నే అనుమతులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాపీ మిరియాల తోటకు మంటపెట్టిన ఆకాతాయిలు

### కాలి బూడిదైనా ఐదు ఎకరాల కాపీ మిరియాలు తోట.

### కన్నీరు పెట్టుకున్న కాపీ రైతు.సప్పి సింగన్న.

### ప్రభుత్వమే ఆర్థికంగా ఆదుకోవాలి.



దుంబ్రిగుడ (అస్త్రం ప్రతినిధి ): అల్లూరి జిల్లా అనంతగిరి మండలం లో వెంగడ పంచాయతీ పరిధి డొంకపుట్ వద్ద 5ఎకరాల కాఫీ, మిరియాల తోటలు శుక్రవారం అగ్నికి అహుతయ్యాయి.వివరాలకు వెళితే అల్లూరి జిల్లా అనంతగిరి మండలం వెంగడ పంచాయతీ డొంకపుట్టు గ్రామ కాపీ తోట రైతు సిప్ప సింగన్న, కు 5ఎకరాల కాపీ, మిరియాల తోట వారి తాతల నుండి దానినే ప్రధాన ఆర్థిక వనరుగా నమ్ముకొని పిల్లల చదువులకు కుటుంబ పోషణకు ఆధారంగా చేసుకొని భరోసాగా దైర్యం గా ఉండేవారని . నేడు అలాంటి తోటను కొందరు ఆకాతాయాలు శుక్రవారం మధ్యాహ్నం నిప్పుపెట్టడం వల్ల అగ్నికి అహుతయ్యాయినా కాపీ మిరియాలు తోటను చూసి కన్నీరుమున్నీరు గా రైతు విలపించాడు. ప్రభుత్వం వారు అయినా అల్లూరి జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి గుర్తించి తనను తన కుటుంబాని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన వేడుకొన్నారు.

5
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 22-3-2025

# మన్యం వారపు సంతల్లో దళారుల దోపిడీ!

## నష్టపోతున్న గిరిజన రైతులు
## స్పందించని అధికారులు
## చోద్యం చూస్తున్న ప్రజాప్రతినిధులు






అరకు లోయ అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: ఏజెన్సీ వారపు సంతల్లో గిరిజనులు పండించే పంటలను సేకరించే అటవీ ఉత్పత్తులను వారపు సంతల్లో విక్రయించి తమకు కావలసిన నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడం మన్యంలో జరుగుతుంది. అయితే అమాయక గిరిజనులను దోచుకునేందుకు దళారులు దారుల్లో తప్పుడు కాటాలు పెట్టి అధిక ధరకు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పి గిరిజనుల కష్టాన్ని దోచుకుంటున్న సంఘటనలు కోకొల్లలు. ఇంత జరుగుతున్న అధికారులు గాని ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోకపోవడం గమనార్హం.అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలోని చొంపి పరిసర గ్రామాల్లో దళారులు (షావుకారులు) దారికి అడ్డంగా కాటాలు వేసుకొని శుక్రవారం వారపు సంతకు పప్పు దినుసులను తీసుకెళ్తున్న గిరిజన రైతులను ఆపి పప్పు దినుసుల సరుకుల తూకాల్లో (కాటల్లో)మోసం చేస్తున్నారని గిరిజనులుఆరోపిస్తున్నారు.గ్రామాల్లో కాట వేయవద్దని గతంలో అధికారులు ఎన్నోసార్లు చెప్పిన పట్టించుకోకుండా గ్రామాల్లో కాట వేసి గిరిజన రైతులను మోసం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.



# గంజాయి సాగు వద్దు - సంప్రదాయ పంటలే ముద్దు

### పరివర్తన అవగాహన సదస్సు



ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి: గంజాయి సాగు వద్దు ప్రత్యాయమైన పంటలే ముద్దు అంటూ వ్యవసాయ అధికారి ఎం శ్రీనివాస బాబు సూచించారు.కుమడ పంచాయతీ పరిధిలోని చీపురుగొంది గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరు ఆదేశానుసారం రైతులు, మహిళా సంఘాలు గ్రామ పెద్దల సమక్షంలో మండల వ్యసాయాధికారి వారి ఆధ్వర్యంలో గంజాయి సాగు వద్దని సంప్రదాయ సాగుచేయడం శ్రేయస్కరం అని సూచించారు.గంజాయి సాగు, నిల్వ, రవాణా చట్ట రీత్యా నేరం అని, గంజాయి సాగు చేయటం వల్ల జరిగే నష్టం పై గిరిజన రైతులకు వివరించారు. గంజాయి సాగుచేసి సంఘంలో ముద్దాయిలుగా ముద్ర వేసుకుని బ్రతకటం అవమానకరమని వివరించారు. గంజాయి కి బదులుగా ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే సాంప్రదాయ పంటలు, వాణిజ్య పంటలు, కూరగాయ పంటలు సాగు మేలని తెలిపారు. గ్రామస్తులందరిచేత గంజాయి సాగుచేయమని ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి కి ప్రత్యామ్నాయంగా మామిడి, జీడి మామిడి, సిల్వర్ ఓక్, కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస బాబు, గ్రామ ఉద్యానవన సహాయకులు ఎస్.కొండ బాబు, సర్పంచ్ కే భాస్కరరావు, పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమ్మెకు సిఐటియు మద్దతు



ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండలం, ముంచింగి పుట్టు మండల కేంద్రంలో గల( సిఐటియు) మండల కార్యదర్శి, కె శంకర్రావు మాట్లాడుతూ ఈనెల 24 , 25ల్లో 2,రోజులు అల్లూరి సీతారామరాజు జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూందన్నారు. ఈ సమ్మెకు సంబంధించిన నోటీసు, ఎస్బిఐ, ఏపీజీబీ బ్యాంక్ సిబ్బంది లకు అందజేయడం జరిగిందన్నారు, అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీలు ఉన్న పోస్టులను భర్తీ చేయాలని టెంపరరి లను రెగ్యులర్ చేయాలని దైవసాక్షిక ఒప్పందలకు తూట్లు పొడుస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాలనుఉపసంహరించుకోవాలని, ఉద్యోగుల కోరికలు న్యాయపరమైనవి, యు యాప్ బి యు నాయకత్వంలో ఉద్యోగులు అధికారులు ఐక్యం గా చేస్తున్న మీ పోరాటానికి సిఐటియు పూర్తిగా బలపరుస్తూ మీరు కోరుతున్నవి, మీ కోసమే కాకుండా నిరుద్యోగాలకు సహాయపడతాయని. నీయమకాలు పెరిగితే మిగతా పని భారం తగ్గుతుందని,టెంపరరీ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయగలిగితే మిగతా ప్రభుత్వ ఉద్యోగ రంగాల ఉద్యోగులకు తోడ్పడిన వారు అవుతారని ఉద్యోగులు కోరే న్యాయపరమైన కోర్కెలు తీర్చాలని లేనిపక్షంలో తమ వంతు మద్దతు ఇచ్చి ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు.



# భర్త చనిపోయి రెండేళ్లు పెన్షన్ ఇచ్చేందుకు ఇంకెన్నాళ్లు!

### కాళ్లు అరిగేలా తిరుగుతున్న కనికరించివారే లేరా!

### అధికారులు పట్టించుకోరు అభాగ్యురాలి వేదన తీరదు?



జి మాడుగుల అస్త్రం ప్రతినిధి: అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలంటూ అధికారులు ప్రజాప్రతినిధులు తెలుపుతున్న క్షేత్రస్థాయిలో అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదనడానికి నిదర్శనాలు ఎన్నో, తన భర్త చనిపోయి రెండేళ్లు అవుతుంది పెన్షన్ అందించమంటూ ఓ గిరిజన అభాగ్యురాలు అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న కనికరించే నాథుడే కరువయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా లో చోటు చేసుకున్న ఈ దురదృష్ట ఘటనకు సంబంధించి న వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని సింగర్భ పంచాయితీ పరిధిలోగల ఎం నిట్టాపుట్టు గ్రామానికి చెందిన జర్రా అంజిలమ్మ భర్త కొండబాబు రెండేళ్ల క్రితం చనిపోయాడు. నాటి నుండి నేటి వరకు ఈమెకువితంతు పెన్షన్ రాలేదు.ఈమెకు పిల్లలు కుటుంబం అంటూ ఎవ్వరు లేరు. ఒంటరి మహిళగా మారిన ఈమె పెన్సన్ కోసం కార్యాలయాల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి కాళ్లు అరిగిపోతున్న కనికరించే వారే లేరంటూ ఆమె ఆవేదన వ్యక్తపరిచింది. కూలి నాలి చేసుకునే ఓపిక లేక ఏ దిక్కు లేక గ్రామస్తుల సహకారంతో జీవనం వెళ్లదీస్తోంది. ఎవరైనా తిండి పెడితే తినడం లేదా పస్తులు ఉండడం వస్తుందని ఓపిక తెచ్చుకుని కూలికి వెళితే ఒకరోజు కష్టపడితే మరుసటి రోజు కూలి చేసుకునే ఓపిక లేకుండా పోతుందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి తనకు పెన్షన్ అందజేయాలని ఆమె చేతులు ఎత్తి మొక్కుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆమెకు పెన్షన్ మంజూరు చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అరకు ఎమ్మెల్యే రేగం



ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మచ్చలింగం ఆదేశించారు. ముంచంగిపుట్ మండలంలోని ప్రాథమిక వైద్య కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి,ఆసుపత్రి రికార్డులను పరిశీలించినంతరం రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,సీనియర్ నాయకులు మూర్తి,జగబంధు,బాలరాజు ఆస్పత్రి సిబ్బంది,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# భాగ్యవతి సేవా సంఘం ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ



ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి: మండలంలో గల కించాయి పుట్ పంచాయితీ దారపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు జర్రెలసర్పంచ్ భాగ్యవతి ఆదేశాల మేరకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మత్యరాజు ఉపాధ్యాయులు సిహెచ్ అనంతరావు, వి హరిశ్చంద్ర సంఘ సభ్యులు, ఎన్ సురేష్, బి పూర్ణమ్మల చేతుల మీదుగా పలకలు స్టడీ మెటీరియల్ రిబ్బన్స్ శుక్రవార%శీ%పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అనంతరావు హరిశ్చంద్రలు మాట్లాడుతూ మా పాఠశాలకు వచ్చి చేరాల పంచిత సర్పంచ్ భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు విద్యార్థినీ విద్యార్థులకు పలకలు స్టడీ మెటీరియల్ రిబ్బన్స్ పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాలు వివిధ పత్రికల్లో సోషల్ మీడియాలో చూసి అభినందించామన్నారు. నేడు ప్రత్యేకంగా మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంత గొప్ప మంచి కార్యక్రమం చేయటం శుభదాయకమన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని ఆలోచన రావటంతో మండలంలో అనేక పంచాయతీ పరిధిలో గల పాఠశాలలో ఇప్పటిక అనేక మంచి మంచి సేవ కార్యక్రమాలు చేశారన్నారు. పాఠశాల లోసుమారు 70 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ తన సొంత నిధులు వెచ్చించి భాగ్యతి సేవ సంఘం తరఫున మా పిల్లలకు అందించటం గొప్ప విశేషం అన్నారు. సమాజంలో డబ్బున్న వారు పేరు ప్రఖ్యాతలు ఉన్నప్పటికీ అనేకమంది కి ఇలాంటి ఆలోచనలు వచ్చిన సేవా కార్యక్రమాలు చేయడానికి వెనుకంజ వేస్తారని కానీ ఒక మహిళ సర్పంచ్ గా ఎన్నో ఒడిదుడుకుల మధ్య భాగ్యవతి సేవా సంఘం ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు తనకు తోచిన సహాయం చేయటం ఏ విద్యార్థులు కూడా మరిచిపోలేనిదన్నారు. గత నాలుగేళ్లుగా అనేక పాఠశాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ పంచాయతీ సర్పంచ్ గా పంచాయతీ అభివృద్ధికి కృషి చేయటమంటే మాటలతో కాదని మంచి మనసు ప్రేమ ఆపేత ఉన్నవారే ఇలాంటి కార్యక్రమాలు చేస్తారన్నారు. ఇంకా ముందు ముందు అనేక మంచి కార్యక్రమాలు చేయాలని భాగ్యవతి సేవా సంఘం భాగ్యవతికి పిల్లల తరఫున ఉపాధ్యాయులు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని సుమిత్ర, భాగ్యవతి సేవా సంఘం సభ్యులు బొర్గం పున్నారావు, మోహన్ , మండల వైసిపి నేత సోనియ తిరుపతి రావు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై ప్రతి విద్యార్థిని ,విద్యార్థులు అవగాహన కలగాలి

### చింతపల్లి ప్రధమ శ్రేణి జుడిషియల్ జడ్జ్ రోహిత్




జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి : మండలంలోని రింతాడ జి.టి.డబ్ల్యూ.ఏ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి ఫోక్సో చట్టం పై అవగాహన కల్పించిన చింతపల్లి ప్రధమ శ్రేణి జ్యుడీషియల్ జడ్జ్ ఎం.రోహిత్. ప్రతి విద్యార్థులు విద్యార్థి దశ నుండి చట్టాలపై తెలుసుకోవాలని పోక్సో అంటే ఏమిటి అనే అంశాలపై అనేక సూచనలు చేస్తూ పోక్సో చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు.18 సంవత్సరాల లోపు విద్యార్థులు మంచి మార్గాలలో నడవాలని,మంచి విద్యను అభ్యసించి,మంచి మార్గం ఆలోచన,నడవడిక కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాపియమ్మ,టీచర్స్ కృష్ణవేణి, సౌమ్య,లలిత,పారా లీగల్ వాలంటీర్లు,పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ కోర్ట్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

6
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 22-3-2025

# 1/70 చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయండి

## ఆదివాసి సంఘాలు డిమాండ్.

## మన్యం గిరిజన సేవా సంఘం.







పాచిపెంట అస్త్రం ప్రతినిధి : గుమ్మలక్ష్మీపురం మండలం, కురుపాం మండలం పరిధిలో మొండెంఖల్లు, నీలకంఠాపురం ప్రధాన రహదారులకు ఇరువైపులా గిరిజనేతరులు ప్రభుత్వ స్థలాల ఆక్రమించి అక్రమ కట్టడాలు, వ్యాపార గృహ సముదాయాలు నిర్మించియున్నారు. భూ బదలయింపు చట్టం 1/70 అమల్లో ఉన్నప్పటికీ గుమ్మలక్ష్మీపురం లో 263 మంది గిరిజనేతరులు, మొండెంఖల్లులో 100మంది గిరిజనేతరులు నీలకంఠపురం గ్రామంలో కూడా గిరిజనేతరులు ఎటువంటి అనుమతులు లేకుండా ఆక్రమించి శాశ్వత నిర్మాణాలు చేపడుతూన్నారు. అట్టి అక్రమ నిర్మాణాలను తొలగించాలని, గిరిజన నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలని "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదులు చేయగా,2025 మార్చి 15 న గుమ్మలక్ష్మీపురం గుణుపూర్ జంక్షన్ వద్ద నేతేటి ఈశ్వరరావు అక్రమంగా నిర్మించిన గృహ సముదాయాన్ని మండల తహసిల్దార్ ఎం.పీ.డీ.వో నోటీసులు జారీ చేసి, సీసీఎల్ఏ ఆదేశాల మేరకు జీవో నెంబర్ 30 ,1/70 చట్టం ప్రకారం నిలుపుదల చేశారని మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు ఈశ్వరరావు తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మండలం ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్నటువంటి మిగతా 262 గృహ , వ్యాపార సముదాయాలను తొలగించి తగు చర్యలు తీసుకోవాలని పిజిఆర్ఎస్ లో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కి2025 మార్చి 17న తగిన ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందని మంచాల ఈశ్వరరావు సామాజిక కార్యకర్త సరసన బిల్లి మణికంఠ పత్రికా ముఖంగా తెలిపారు.



# 25న జీడీ రైతులు సమస్యలపై ధర్నా

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : జీడీ రైతులు సమస్యలపై ఈనెల 25న దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి బి.టి దోర తెలిపారు.శుక్రవారం సాయంత్రం వాలాబులో జీడీ రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి,చెరకు,పత్తి పంటలకు మద్దతు ధర ప్రక టిస్తుందని, జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించక పోవడం ధర కూడా నిలకడగా ఉండకపోవడం జీడిపిక్కల పంట సమయంలో వ్యాపారులు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. వ్యాపారుల చేతికి జీడిపిక్కలు చేరిన తరువాత ఆమాంతంగా జీడి ధర పెరుగుపోతుందని తెలిపారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకొని జీడి రైతులకు న్యాయమైన ధర చెల్లించి, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాసాడ సన్యాసిరావు, మాదల అచ్చిబాబు, రాంబాబు, మాదల క్రిష్ణ, మాదల ధర్మరాజు, ఎరుకు నాయుడు, మాసాడ భీమరాజుతో పాటు అధికసంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై ప్రతి విద్యార్థిని ,విద్యార్థులు అవగాహన కలగాలి

## చింతపల్లి ప్రథమ శ్రేణి జుడిషియల్ జడ్జ్ రోహిత్

జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి : మండలంలోని రింతాడ జి.టి.డబ్ల్యూ.ఏ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి ఫోక్సో చట్టం పై అవగాహన కల్పించిన చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ జడ్జ్ ఎం.రోహిత్. ప్రతి విద్యార్థులు విద్యార్థి దశ నుండి చట్టాలపై తెలుసుకోవాలని పోక్సో అంటే ఏమిటి అనే అంశాలపై అనేక సూచనలు చేస్తూ పోక్సో చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు.18 సంవత్సరాల లోపు విద్యార్థులు మంచి మార్గాలలో నడవాలని,మంచి విద్యను అభ్యసించి,మంచి మార్గం ఆలోచన,నడవడిక కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాపియమ్మ,టీచర్స్ కృష్ణవేణి, సౌమ్య,లలిత,పారా లీగల్ వాలంటీర్లు,పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ కోర్ట్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పత్రిక కథనాలకు స్పందనం తాగునీటి సమస్య పరిష్కారం





హుకుంపేట అస్త్రం ప్రతినిధి: అల్లూరి జిల్లా, హుకుంపేట మండలంలోని మఠం పంచాయతీ జాకారవలస గ్రామం లో మూలకు చేరిన చేతి బోర్లు శీర్షిక తో ఈనెల 19 న వివిధ దినపత్రికల్లో వచ్చిన కదనాలకు ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులు స్పందించి, శుక్రవారం ఆర్డబ్ల్యూ ఎస్ సిబ్బంది ని పంపించి గ్రామంలోని రెండు చేతి బోర్లను మరమ్మత్తులు చేయించి గ్రామస్థులకు మంచి నీటి సమస్య పరిష్కరించారని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు తెలిపారు, వార్త ప్రచురితం చేసిన అస్త్రం ప్రతినిధి, కి జాకారవలస గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమం లో గ్రామస్తులు జన్ని కామరాజు, మజ్జి కొండన్న, మజ్జి బాలకృష్ణ, మజ్జి అనిల్ కుమార్, గెమ్మెలి నాని బాబు, కొర్ర ప్రకాష్ పాల్గొన్నారు.

# సాలూరు ఏరియా హాస్పిటల్ పనితీరుపై హైకోర్టులో ప్రజావాజ్యం కేసు: ఆదివాసి సంఘాలు..



సాలూరు/పాచిపెంట. అస్త్రం ప్రతినిధి: పార్వతిపురం మన్యం జిల్లా పరిధిలో ఉన్న సాలూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్లు సిబ్బంది స్థానికంగా ఉండటం లేదని, గిరిజనులకు సరైన వైద్యం అందించడం లేదని ఆదివాసి గిరిజన స్వచ్ఛంద సంస్థలు ఐ.టి.డి.ఎస్. ఏపీ ఎస్ ఏ ఏ ఎస్, మన్యం గిరిజన సేవా సంఘం నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు లో ప్రజావాజ్యం %బ్రా(గ్రా×ూ) చీశీ. 57 శీట% 2025 కేసు వేయడం జరిగిందని ఐ.టి.డి.ఎస్. సంస్థ ఫౌండర్ టి.వెంకట శివరామ్ పత్రికా ముఖంగా తెలిపారు. సాలూరు ఏరియా హాస్పిటల్ షెడ్యూల్ ఏరియా ప్రాంతంలో ఉన్నందున ఎక్కువ శాతం గిరిజనులు చికిత్స కోసం వస్తుంటారని కానీ సాలూరు ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న సిబ్బంది, డాక్టర్లు సొంత ప్రైవేటు ఆసుపత్రిలు నడపడం వలన, వేరే దూర ప్రాంతాల నుంచి డాక్టర్లు రావడం వలన సరైన వైద్యం గిరిజలకు అందడం లేదని, అందుకు ఉదాహరణ గతంలో తే03-07-2023దీన గిరిజన ఆశ వర్కర్ల డాక్టర్ వి.ఆర్.మీనాక్షి మీద ప్రజా సమస్యల పరిష్కార వేదిక, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదులు చేస్తారని తెలిపారు.ఈ స్వచ్ఛంద సంస్థలు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కి ఫిర్యాదుకు సంబంధించి సాలూరు ఏరియా హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లు అభియోగంపై తక్షణమే పరిశీలించి, సంబంధిత అభియోగములపై చర్యలు తీసుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారు డైరెక్టర్, సెకండరీ హెల్త్ డిపార్ట్మెంట్ విజయవాడ వారికి సమగ్ర దర్యాప్తు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఐ.టీ.డీ.ఎస్. సంస్థ ఫౌండర్ టి. వెంకటశివ రామ్ నిమ్మక సింహాచలం,మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షులు మంచాల ఈశ్వరరావు తెలిపారు.

# జీవీఎంసీ బాల్యం కేంద్రాల సమస్యలపై అధికారులకు నివేదిక

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందు సీతారాం



చింతపల్లి అస్త్రం ప్రతినిధి : విశాఖపట్నం జిల్లా అక్కయ్యపాలెం మహా నగరపాలక సంస్థ ఆధీనంలోఉన్న 37 బాల్యం కేంద్రాల్లోని బాలలు ఎదుర్కొంటున్న పౌష్టికాహార,వసతి తదితర సమస్యలను పరిష్కరించేందుకు గాను జిల్లా కలెక్టర్,మహా విశాఖ నగరపాలక సంస్థ ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్( ఏపీ ఎస్సీపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం తెలిపారు.శుక్రవారంఅక్కయ్యపాలెం, ఎన్జీజిఓస్ కోలనీ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ఆవరణరణలో గల బాల్యం కేంద్రాన్ని సందర్శించారు,ఇక్కడి విద్యనభ్యసిస్తున్న పిల్లలు ,బడుగు,బలహీన వర్గాల వారు ఎంతమంది ఉన్నారు,ఏ ఏ ప్రాంతాలవారు ఇక్కడకు వస్తున్నారు, పౌష్టికాహార పంపిణీ లో భాగంగా వీరికి ప్రభుత్వ మధ్యాహ్న మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారా, తదితర విషయాలను జీవీఎంసీ బాల్యం ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్ ఏ.మోహన్ కుమార్,ఉపాధ్యాయురాలు డి.చిన్నమ్మడు నుండి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ మూడు నుండి ఐదేళ్ల లోపు దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో కొన్నేళ్ల కిందట 37 కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు,పర్యవేక్షణా భాధ్యత జీవీఎంసీది అయినప్పటికీ వీరికి కరోనాకాలం నుండి మధ్యాహ్న భోజన పథకం నిలిచిపోయిన విషయం పిల్లలు తన దృష్టికి తెచ్చారని,అలాగేయూనిఫాం,బూట్లు,టైలు దాతలు అందిస్తున్నట్టు గురించానన్నారు,వీటిని ప్రభుత్వంతో పాటు జీవీఎంసీ అధికారులు సమకూర్చేలా జిల్లా అధికారులకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నుండి నివేదిక అందజేయనున్నట్టు తెలిపారు .జీవీఎంసీ బాల్యం ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్ ఏ.మోహన్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఆదేశాలతో పిల్లలు ఎదుర్కొంటున్న వివిధ అంశాలను లిఖిత పూర్వకంగా అందజేస్తామన్నారు.ఈ పర్యటనలో సీతమ్మధార మండల విద్యాశాఖాధికారులు రామారావు,బాలా మణి,చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ రమణ కుమారి,మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయినిపద్మజారాణి,బాల్యం పథకం సూపర్వైజర్ జె.సూర్యనారాయణ పాల్గొన్నారు.

# రైతు ఉద్యమం అణచివేత, హేయమైన చర్య

## అక్రమ అరెస్టులు ప్రజా సమస్యల పరిష్కరించలేని కూటమి ప్రభుత్వం

## చేతకానితనానికి పరాకాష్ట



చోడవరం అస్త్రం ప్రతినిధి : రైతు ఉద్యమం అణిచివేతకు పోలీసుల అరెస్టులు అన్యాయమని ఏ.పి. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. కార్మిక కర్షక ప్రజా సమస్యలను పరిష్కరించలేని అధికార కూటమి ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల చేతకానితనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. కార్మికులు, కర్షకుల బకాయిలు చెల్లించకుండా శ్రమను దోచుకుంటున్న గోవాడ సుగర్స్ మెయిన్ గేటు వద్ద శుక్రవారం మహా ధర్నాకు దిగిన రైతు సంఘాల నేతలను అరెస్టు చేయడం ఎం.డి, స్థానిక ఎమ్మెల్యే, కూటమిలో భాగస్వామ్యమైనా జనసేన ప్రజా ప్రతినిధుల చేతకానితనమన్నారు.




# పి ఫోర్ పై అవగాహన సదస్సులు

చోడవరం అస్త్రం ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేపట్టిన పి4 సర్వేలో బాగంగా శుక్రవారం చోడవరం మండలంలో పలు గ్రామాల్లో పి ఫోర్ అవగాహన సదస్సులు నిర్వహించారు. చోడవరం పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలకు పి ఫోర్ పై అవగాహన కల్పించారు. సందర్భంగా కర పత్రాలు అందజేసి వీడియో ద్వారా క్యూఆర్ కోడ్ పూర్తి ప్రశ్నలుకు వివరాలు తెలియజేశారు. ప్రతి కుటుంబ%శీ% ఈ సర్వే సర్వే చేసికోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ బండి నూకలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్ రెడ్డి మహేష్, ఈవో నారాయణరావు, వాటి సభ్యులు టి శ్రీను పాల్గొన్నారు

7
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 22-3-2025

# మారుమూల గ్రామాల్లో తాగునీటి పథకాల ఏర్పాటు చేయడం అభినందనీయం



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: కొయ్యూరు మారుమూల గ్రామాల్లో త్రాగునీటి పథకాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బూదరాళ్ల సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ పేర్కొన్నారు. మండలంలోని బూదరాళ్ల పంచాయతీ మారుమూల బొడ్డుమామిడి, పోకలపాలెం అన్నవరం, గొర్రెలమెట్ట, దొడవగొయ్యి గ్రామాల్లో విశాఖ జిల్లా నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాలను సంస్థ ప్రతినిధులతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధి పలు గ్రామాలకు త్రాగునీటి వసతి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వేసవిలో నీటిఎద్దడి మరింత అధికంగా ఉండడంతో త్రాగునీటికై పంచాయతీ వాసుల బాధలు వర్ణనాతీతం అని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి తరుణంలో రానున్న వేసవి నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని మారుమూల గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించే విధంగా నవనిర్మాణ సమితి ప్రతినిధులు చర్యలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. త్రాగునీటి పథకాలు ప్రారంభం కావడంతో స్థానిక గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచి ముత్యాలమ్మకు, నవనిర్మాణ సమితి ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ వీరనాయుడు, కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, జూనియర్ ఇంజనీర్ బుజ్జి, ఎంపీటీసీ నారాయణ, వార్డు సభ్యుడు సంజీవ్, కూటమి నేతలు కొండబాబు, తిరుపతి తోపాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 24,నుండి 27 వరకు ముత్యాలమ్మ వారి ఉత్సవాలు



## ప్రకటించిన ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు

చింతపల్లి అస్త్రం ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా : పాడేరు నియోజకవర్గం లోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాల తేదీలను ఆలయ కమిటీ చైర్మన్ శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరావు ప్రకటించారు. శుక్రవారం ఉత్సవాలకు సంబంధించి నిర్వహించిన సమావేశంలో చింతపల్లి మండల కేంద్రంలో కొలువుతీరిన శ్రీ.శ్రీ.శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు పండుగ తేదీలను ఏప్రిల్ నెలలో 24,25,26,27, నాలుగు రోజులుగా జరగబోయే ఉత్సవాలకు శాసన సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు .ప్రకటించారు,ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా దురియ హేమంత్ , ఉపాధ్యక్షులు గా ఎంపీపీ కోరాబు అనూష దేవి , ప్రధాన కార్యదర్శులుగా జడ్పీటీసీ పోతురాజు,బాలయ్య ,పసుపులేటి వినాయకరావు పేర్లను ఆలయా కమిటీ చైర్మన్ ప్రకటించారు.శాసన సభ్యులు ఉత్సవాలకు ఉద్దేశించి మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో నాలుగు రోజులుగా జరగబోయే ఉత్సవాలకు గ్రామస్తులు ఉద్యోగస్తులు వర్తక సంఘం నాయకులు వివిధ రాజకీయ పార్టీలు, మీడియా మిత్రులు, యువత అందరూ ఏకమై సమన్వయం చేసుకుంటూ ఘనంగా జరుపుటకు ప్రతి ఒక్కరు కృషి చేసి అందరు భాగస్వాములై ఘనంగా చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘం నాయకులు, వర్తక సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 25 న జీడీ రైతులు సమస్యలు పై తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా




దేవరాపల్లి అస్త్రం ప్రతినిధి: జీడీ రైతులు సమస్యలు పై ఈనెల 21న దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి బిటి దోర పేర్కొన్నారు, శుక్రవారం సాయంత్రం వాలాబులో జీడీ రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,జీడి పంటకు గిట్టు బాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి,చెరకు,పత్తి మొదలగు పంటలకు మద్దతు ధర ప్రక టిస్తుందని.కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించక పోవడం ధర కూడా నిలకడగా ఉండక పోవడం జీడిపిక్కల పంట సమయంలో వ్యాపారులు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని,వ్యాపారుల చేతికి జీడిపిక్కలు చేరిన తరువాత ఆమాంతంగా జీడి ధర పెరుగుపోతుందని తెలిపారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేసారు.జీడి పిక్కల ధర ప్రభుత్వం శాస్త్రీయంగా నిర్ణయించి అమలు చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని తెలిపారు.జీడి రైతులను మోసగి స్తున్నారని తెలిపారు ప్రస్తుతం 80 కేజీల జీడి పిక్కల బస్తాకు వ్యాపారులు రూ. 8,000/-మాత్రమే చెల్లిస్తున్నారని దీంతో జీడి రైతులు వ్యాపారుల చేతిలో దోపిడీకి గురి అవుతున్నారన్నారు. జీడిపప్పు బస్తా 80 కేజీలు పిక్కలకు 22 కేజీలు పప్పు వస్తుందని తెలిపారు మరో 3 కేజీలు ముక్కలు,తొక్కలు ఒక బస్తాకు 50 కేజీలు వస్తాయని. దీని ప్రకారం ప్రస్తుత మార్కెట్లో ధరల ప్రకారం సుమారు బస్తాకు రూ.19,400/- లు ఆదాయం వ్యాపారులకు వస్తుందన్నారు. ప్రోసెసింగ్ ఖర్చు బస్తాకు రూ.2,000/-లు, రైతుకు చెల్లించే రూ.16,000/- లు కలిపి మొత్తం రూ.18,000/-లు ఖర్చులకు పోగా ఒక బస్తాకు రూ.1900/- లు వ్యాపారులకు మిగులు తుందని తెలిపారు. మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకొని జీడి రైతులకు న్యాయమైన ధర చెల్లించి, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. కేజీ జీడీ పిక్కలకు రెండు వందలు రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని రైతు భరోసా కేంద్రాలు ద్వారా ప్రభుత్వ మే కోనుగోలు చేయాలని డిమాండ్ చేసారు,ఈనెల 25 న దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాసాడ సన్యాసిరావు, మాదల అచ్చిబాబు, రాంబాబు, మాదల క్రిష్ణ ,మాదల ధర్మరాజు, ఎరుకు నాయుడు, మాసాడ భీమరాజు తో పాటు అదికసంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు,



# దుంబ్రిగుడ లో రోడ్డు ప్రమాదం

### మత్తులో రోడ్డు ప్రమాదాలకు గురౌతున్నా యువత

### ఆవును ఢికొట్టిన ద్విచక్ర వాహనం.

### మానవత్వం చాటుకున్న దుడ్డు సత్యనారాయణ.

దుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: దుంబ్రిగుడ మండలం లోని పంతలచింత గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం వారపు సంత నుండి ద్విచక్ర వాహనం తో తిరుగు ప్రయాణం లో దుంబ్రిగుడ వైపు వస్తుండగా పంతల చింత గ్రామ సమీపంలో ఎదురుగ వచ్చిన ఆవును ఢీకొన్నారు. క్షతగాత్రులు మండలంలోని లైంగడ గ్రామానికి చెందిన యువకులుగా గుర్తించారు.బాధితులకు బలమైన దెబ్బలు తగలటం దగ్గరలో ఉన్న అరుకు ఏరియా ఆసుపత్రికి అంబులెన్సు ద్వారా తరలించారు.మద్యం,గంజాయి మత్తులో ప్రాణాలు కోల్పోతున్న యువత. మన్యం యువత గంజాయి మత్తులో, నాటుసార మత్తులో వాహనాలు నడుపుతూ ప్రతిరోజు రోడ్డుకుమాదాలకు గురైచనిపోతున్నారు. రెండు రోజుల క్రితం గుత్తుల పుట్టు దగ్గర 20 ఏళ్ల యువకుడు ప్రమాదానికి గురై చనిపోయాడు. అతను గంజాయి నాటు సారా సేవించి ఉన్నాడు. నేడు పంతలచింత దగ్గర ఇద్దరి యువకులు బైక్ అతివేగంతో నడుపుతూ ప్రమాదానికి గురయ్యారు. నేషనల్ హైవే 516ఇ మొదలైనప్పటి నుంచి మరి వేగంగా వాహనాలు నడుపుతున్నారు. ఆదివాసి యువత గంజాయికి, నాటు సారకి దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,పంతలచింత దగ్గర శుక్రవారం జరిగిన ప్రమాద ప్రదేశంలో గాయాలు పాలైన వ్యక్తులకు ముట్టుకోవడానికి ఎవరు ముందుకు రావడం లేదు. దీంతో మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ సకాలంలో స్పందించి సహాయం చేశారు.

# ఏపీకు గుడ్‌న్యూస్, విజయవాడ, విశాఖ మెట్రోలకు కేంద్రం నిధులు



అమరావతి అస్త్రం న్యూస్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌కు ఒకేసారి రెండు మెట్రో ప్రాజెక్టులు రానున్నాయి. ఒకటి విజయవాడ మెట్రో కాగా రెండవది విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు.ఏపీలో అటు విజయవాడ ఇటు విశాఖపట్నం రెండు నగరాల్లోనూ మెట్రో రైలు ప్రాజెక్టులు ప్రారంభమయ్యేందుకు మార్గం సుగమమైంది. విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుల కోసం కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ రూపొందించాలని కోరిన కేంద్ర ప్రభుత్వం. దీనికోసం నిధులు కూడా మంజూరు చేసింది. సీఎంపీ రూపొందించేందుకు కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఎంపిక చేసింది ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్. రెండు నగరాల మెట్రో ప్రాజక్టు సీఎంపీ తయారీకు సిస్టర్ ఎంవీఏ సంస్థను ఎంపిక చేశారు. ఇందులో భాగంగా విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు సీఎంపీకు 84.47 లక్షలు, విజయవాడకు 81.68 లక్షలు ఖర్చు కానున్నాయి. దీనికి సంబంధించిన నిధుల్ని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు కేంద్రం మంజూరు చేసింది.విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు 66.15 కిలోమీటర్ల పొడవుతో రానుంది. మొదటి దశలో 38.4 కిలోమీటర్లు కాగా రెండవ దశలో 27.75 కిలోమీటర్లు ఉంటుంది. మొదటి దశలో 1152 కోట్లతో భూసేకరణ, 11,009 కోట్లతో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం ఉంటుంది. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి మొత్తం మూడు కారిడార్లలో విజయవాడ మెట్రో ఉంటుంది.ఇక విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కూడా మూడు కారిడార్లలో నిర్మితం కానుంది. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ నుంచి కొమ్మాదికి 34.4 కిలోమీటర్లు, గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసుకు 5.08 కిలోమీటర్లు, తాడిచెట్లపాలెం నుంచి చినవాల్తేర్ 6.75 కిలోమీటర్లలో నిర్మించనున్నారు. ఇక కొమ్మాది నుంచి భోగాపురం వరకు 30.67 కిలోమీటర్లతో రెండవ దశ ఉంటుంది. మొత్తం 76.9 కిలోమీటర్లతో విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు ఉంటుంది.